లోలోపల అయితే సహయోగిగానే ఉన్నారు. పిల్లలు శ్రమ కూడా చాలా బాగా చేసారు. కానీ లోక మర్యాదలను కూడా చూడాలి కదా! అన్ని శక్తుల వారు కలిసి శ్రేష్ఠశక్తి, ఈశ్వరీయ శక్తి, ఆధ్యాత్మిక శక్తి ఒక్క పరమాత్మశక్తియే అనే రోజు కూడా వస్తుంది. అందువలన ఎక్కువ సమయం యొక్క ప్లాన్ తయారుచేసారు కదా! అందరినీ స్నేహసూత్రంలో బంధించి సమీపంగా తీసుకురావడానికే ఇంత సమయం లభించింది. ఈ స్నేహమనేది అయస్కాంతంగా అవుతుంది దాని ద్వారా అందరూ ఒకేసారి సంఘటనా రూపంలో బాబా యొక్క వేదికపైకి వచ్చేస్తారు. ఈవిధమైన ప్లాన్ తయారుచేసారు కదా? మంచిది.

సదా ఈశ్వరీయ స్నేహంలో లీనమై ఉండేవారికి, సదా ప్రతి సెకను సర్వులకు సహయోగి అయ్యేవారికి, సదా ప్రత్యక్షత యొక్క పరదా తొలగించి బాబాని విశ్వం ముందు ప్రత్యక్షం చేసేవారికి, సదా సర్వాత్మలకు ప్రత్యక్షప్రమాణంగా అయ్యి ఆకర్షితం చేసే వారికి, సదా బాబా యొక్క మరియు సర్వుల ప్రతి కార్యంలో సహయోగి అయ్యి ఒకని పేరునే ప్రఖ్యాతి చేసేవారికి, ఈవిధంగా విశ్వానికి ఇష్టమైన పిల్లలకు, విశ్వం యొక్క విశేష పిల్లలకు బాప్‌దాదా యొక్క అతిస్నేహ సంపన్న ప్రియస్మృతులు! వెనువెంట దేశ, విదేశం యొక్క పిల్లలు స్నేహంతో బాబా ఎదురుగా చేరుకునే సమీప పిల్లలకు సేవ యొక్క శుభాకాంక్షలు వెనువెంట బాప్‌దాదా యొక్క విశేష ప్రియస్మృతులు స్వీకరించండి.

## బ్రాహ్మణ జీవితం యొక్క సుఖం - సంతుష్టత లేదా ప్రసన్నత ..... 5-10-87

సంతుష్టత మరియు ప్రసన్నత యొక్క ఖజానాను ఇచ్చేవారు, విధాత, వరదాత బాప్‌దాదా మాట్లాడుతున్నారు –

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న తన యొక్క అతి గారాభమైన, ప్రియమైన బ్రాహ్మణపిల్లలలో విశేషంగా బ్రాహ్మణజీవితం యొక్క విశేషతతో సంపన్నులైన పిల్లలను చూస్తున్నారు. ఈరోజు అమృతవేళ బాప్‌దాదా సర్వబ్రాహ్మణ కుల పిల్లలలో ఎవరు సదా సంతుష్టత ద్వారా స్వయం కూడా సదా సంతుష్టంగా మరియు తమ వృత్తి, దృష్టి, కృతి ద్వారా ఇతరులకు కూడా సంతుష్టత యొక్క అనుభూతిని చేయించే పిల్లలను వెతుకుతున్నారు. ఈరోజు ఇటువంటి సంతుష్టమణుల యొక్క మాలను త్రిప్పుతున్నారు. సంకల్పం, మాట మరియు సంఘటన యొక్క సంబంధ, సంపర్కాలలో, కర్మలో సంతుష్టత యొక్క స్వర్ణిమపుష్పాలు బాప్‌దాదా ద్వారా తమపై వర్షిస్తున్నట్లు మరియు సర్వుల సంతుష్టత అనే స్వర్ణిమపుష్పాల వర్షం సదా పడుతూ ఉండే అటువంటి సంతుష్టమణులు నలువైపుల అతి కొద్దిమంది కనిపించారు. వీరి మాల పెద్దది కాదు. చిన్న మాలే తయారయ్యింది. బాప్‌దాదా మాటిమాటికి సంతుష్టమణుల యొక్క మాలను చూసి హర్షిస్తున్నారు. ప్రతి ఒక్క సంతుష్టమణిని అతి స్నేహంతో దగ్గరికి తీసుకుంటున్నారు. ఎందుకంటే సంతుష్టమణులే బాప్‌దాదా యొక్క కంఠహారంగా అవుతారు. రాజ్యాధికారిగా అవుతారు. మరియు భక్తులు స్మరణ చేసే మాలగా అవుతారు. బాప్‌దాదా మరోవిధమైన పిల్లలను కూడా చూస్తున్నారు. ఒక్కొక్కసారి సంతుష్టత మరియు ఒక్కొక్కసారి సంకల్పమాత్రంగా అసంతుష్టత యొక్క ఛాయలోకి

Created by Universal Document Converter

వస్తున్నారు, మరలా దాని నుండి తొలగిపోతున్నారు మరలా చిక్కుకుంటున్నారు.మూడవరకం పిల్లలు ఒక్కొక్కసారి సంకల్పం ద్వారా అసంతుష్టత, ఒక్కొక్కసారి మాట యొక్క అసంతుష్టత, ఒక్కొక్కసారి సంబంధ, సంపర్కాల ద్వారా, ఒక్కొక్కసారి కర్మ ద్వారా, ఒక్కొక్కసారి స్వయంతో స్వయమే అసంతుష్టత, ఒక్కొక్కసారి పరిస్థితుల ద్వారా అసంతుష్టత, ఒక్కొక్కసారి ప్రకృతి యొక్క అలజడుల ద్వారా అసంతుష్టత మరియు ఒక్కొక్కసారి చిన్న చిన్న విషయాలతో అసంతుష్టత ఇలా ఈ చక్రంలో తిరుగుతూ తిరుగుతూ మరలా చిక్కుకుంటూ ఉంటున్నారు అటువంటి మాలను కూడా చూసారు. మూడు మాలలు తయారయ్యాయి.అందరూ మణులే కానీ సంతుష్టమణుల యొక్క మెరుపు మరియు మిగిలిన రెండు రకాల మణుల యొక్క మెరుపు ఎలా ఉంటుందో మీకు కూడా తెలుస్తుంది. బ్రహ్మాబాబా మాటిమాటికి ఈ మూడు మాలలను చూసి హర్షిస్తున్నారు వెనువెంట రెండవనెంబర్ మాలలోని మణులు మొదటి నెంబర్‌లోకి వచ్చేవిధంగా ప్రయత్నిస్తున్నారు. బాప్‌దాదాల ఇద్దరికీ ఆత్మికసంభాషణ నడుస్తుంది ఎందుకంటే రెండవ మాలలోని కొన్నికొన్ని మణులు చాలా కొద్ది అసంతుష్టత యొక్క ఛాయ కారణంగా మొదటి మాల నుండి వంచితం అయిపోయారు. దీనిని పరివర్తన చేసి ఎలాగైనా కానీ మొదటి మాలలోకి తీసుకురావాలని అనుకుంటారు. ఒక్కొక్కరి గుణం, విశేషత,సేవలను అందరి ఎదురుగా తీసుకువచ్చి వీరిని మొదటి మాలలో పెట్టండి అని మాటిమాటికి అంటున్నారు.ఇటువంటి మణులు సుమారు 25-30 మంది ఉంటారు. వారి గురించి బ్రహ్మాబాబా ఆత్మికంగా సంభాషిస్తున్నారు.బ్రహ్మాబాబా అన్నారు - ఈ మణులను కూడా మొదటి నెంబర్ మాలలో వేయాలి అని కానీ మరలా స్వయమే నవ్వుతూ అంటున్నారు, బాబా వీరిని తప్పక మొదటి మాలలోకి తీసుకువచ్చే తీరతారు అని.అటువంటి విశేష మణులు కూడా ఉన్నారు.

ఇలా ఆత్మికసంభాషణ జరుగుతూ ఒక విషయం వచ్చింది - అసలు అసంతుష్టతకు కారణం ఏమిటి? సంగమయుగం యొక్క విశేష వరదానం, సంతుష్టత అయినా కానీ వరదాత ద్వారా వరదానం ప్రాప్తించినా వరదానీ ఆత్మలైనా కానీ రెండవనెంబర్ మాలలోకి ఎందుకు వస్తున్నారు? సంతుష్టతకు బీజం, సర్వప్రాప్తులు. అసంతుష్టతకు బీజం స్థూల లేదా సూక్ష్మ అప్రాప్తి. బ్రహ్మణుల ఖజానాలో లేదా జీవితంలో అప్రాప్తి వస్తువు ఏది లేదని బ్రాహ్మణుల గురిచి మహిమ ఉంది. అయినా కాని అసంతుష్టత ఎందుకు. వరదాత వరదానం ఇవ్వడంలో తేడా చూపించారా? లేక తీసుకునే వారు తేడా చేసారా? ఏమయ్యింది? దాత, వరదాత యొక్క భండారా నిండుగా ఉంటుంది, ఎంత నిండుగా ఉంటుంది అంటే మీ యొక్క అనగా శ్రేష్ఠ నిమిత్త ఆత్మలు అనగా చాలా కాలంగా బ్రహ్మకుమారీ, కుమారులుగా అయ్యారో వారి యొక్క 21 జన్మల వంశావళి మరియు వారి భక్తులు, వారి భక్తుల వంశావళి అందరూ కూడా ఆ ప్రాప్తుల ఆధారంగా నడవవచ్చు. అంత నిండుగా ఉంటుంది, ప్రాప్తి ఇంత పెద్దది అయినా కానీ అసంతుష్టత ఎందుకు? తరగని ఖజానా అందరికీ లభించింది, ఒకని ద్వారా, ఒకేవిధంగా, ఒకే సమయంలో, ఒకే విధి ద్వారా లభించింది కానీ ప్రాప్తించిన ఖజానాని ప్రతి సమయం కార్యంలో ఉపయోగించడం లేదు అంటే స్మృతిలో ఉంచుకోవటం లేదు. నోటితో సంతోషం అవుతున్నారు కానీ మనస్సుతో సంతోషం అవ్వటవ లేదు అంటే బుద్ధిపూర్వక సంతోషం ఉంది కానీ హృదయపూర్వక సంతోషం లేదు. కారణం ఏమిటి? స్మృతి స్వరూపులై ప్రాప్తుల యొక్క ఖజానాను కార్యంలో ఉపయోగించటం లేదు. స్మృతి ఉంటుంది కానీ స్మృతి స్వరూపంలో ఉండటం లేదు. ప్రాప్తి ఉంది కానీ దాని

Created by Universal Document Converter

అక్కడక్కడ హద్దులో ప్రాప్తిగా పరివర్తన చేసేసుకుంటున్నారు. దీని కారణంగా హద్దు అనగా అల్పకాలిక ప్రాప్తి యొక్క కోరిక అనేది బేహద్ ప్రాప్తి యొక్క ఫల స్వరూపంగా సదా సంతుష్టత యొక్క అనుభూతి ఏదైతే అవ్వాలో దాని నుండి వంచితం చేసేస్తుంది. హద్దులోని ప్రాప్తి హృదయంలో కూడా హద్దుని తీసుకువస్తుంది, అందువలనే అసంతుష్టం యొక్క అనుభూతి అవుతుంది. సేవలో హద్దు పెట్టుకుంటున్నారు ఎందుకంటే హద్దులోని కోరిక అనగా మనస్సు కోరుకున్న ఫలం లభించటం లేదు, హద్దులోని కోరికల యొక్క ఫలం అల్పకాలికంగానే పూర్తి అవుతుంది అందువలన ఇప్పుడిప్పుడే సంతుష్టత, ఇప్పుడిప్పుడే అసంతుష్టం అయిపోతున్నారు. హద్దు అనేది బేహద్ నషాని అనుభవం చేయించదు. అందువలన విశేషంగా పరిశీలించుకోండి - మనస్సు యొక్క అనగా స్వయం యొక్క సంతుష్టత మరియు సర్వుల సంతుష్టత అనుభవం అవుతుందా? అని.

సంతుష్టతకి గుర్తు - వారు మనస్సుతో, హృదయంతో, బాబాతో, డ్రామాతో సంతుష్టంగా ఉంటారు, వారి మనస్సు మరియు తనువులో సదా ప్రసన్నత యొక్క అల కనిపిస్తుంది. ఎటువంటి పరిస్థితి వచ్చినా కానీ, కర్మలఖాతాను పూర్తి చేసేవిధంగా ఏ ఆత్మ ఎదుర్కున్నా కానీ, శరీరంయొక్క కర్మభోగాన్ని ఎదుర్కోవలసి వచ్చినా కానీ హద్దు యొక్క కోరిక నుండి ముక్తిగా ఉన్న ఆత్మ సంతుష్టత కారణంగా సదా ప్రసన్నత యొక్క మెరుపుతో మెరిసే నక్షత్రంగా కనిపిస్తుంది. ప్రసన్నచిత్తులు ఎప్పుడూ ఏ విషయంలోనూ ప్రశ్నచిత్‌లుగా ఉండరు. ప్రశ్నలుంటే ప్రసన్నంగా ఉండలేరు. ప్రసన్నచిత్‌ల గుర్తు ఏమిటంటే వారు సదా నిస్వార్ధంగా మరియు సదా సర్వులను నిర్దోషిగా అనుభవం చేసుకుంటారు. ఇతరులు ఎవరిపైనా దోషం పెట్టరు. నా భాగ్యాన్ని ఇలా తయారుచేశాడు అని భాగ్యవిధాత పై దోషం పెట్టరు; డ్రామాలో నా పాత్ర ఇంతే అని డ్రామాపై దోషం పెట్టరు; వీరి స్వభావ సంస్కారం ఈ విధంగా ఉంది అని వ్యక్తిపైనా దోషం పెట్టరు; వాయుమండలం ఈ విధంగా ఉంది అని ప్రకృతిపై కూడా దోషం పెట్టరు; నా శరీరమే అలాంటిది అని శరీరంపై దోషం పెట్టరు. ప్రసన్నచిత్ అనగా సదా నిస్వార్ధి మరియు నిర్దోషి దృష్టి, వృత్తి కలిగిన వారు. సంగమయుగం యొక్క విశేషత - సంతుష్టత. మరియు సంతుష్టతకు గుర్తు - ప్రసన్నత. ఇది బ్రాహ్మణ జీవితం యొక్క విశేష ప్రాప్తి. సంతుష్టత మరియు ప్రసన్నత లేకపోతే బ్రాహ్మణులు అయ్యిండి లాభం పొందలేనట్లు. బ్రాహ్మణ జీవితం యొక్క సుఖమే సంతుష్టత మరియు ప్రసన్నత. బ్రాహ్మణ జీవితం తయారైంది కానీ దాని ద్వారా సుఖం పొందలేదు అంటే నామధారి బ్రాహ్మణులు అయ్యారా లేక ప్రాప్తి స్వరూపులు అయ్యారా? బాప్‌దాదా బ్రాహ్మణ పిల్లలందరికీ ఇదే స్మృతిని ఇప్పిస్తున్నారు - బ్రాహ్మణులుగా అయ్యారు అంటే ఓహో మీ భాగ్యం! కానీ బ్రాహ్మణ జీవితం యొక్క వారసత్వం లేదా ఆస్తి - సంతుష్టత మరియు బ్రాహ్మణ జీవితం యొక్క వ్యక్తిత్వం - ప్రసన్నత. ఈ అనుభవం నుండి ఎప్పుడూ వంచితంగా ఉండకూడదు. అధికారులు మీరు, దాత, విధాత విశాల హృదయంతో ప్రాప్తుల యొక్క ఖజానా ఇస్తున్నారు, అలా ఇచ్చినప్పుడు మీ ఆస్తి మరియు వ్యక్తిత్వాన్ని బాగా అనుభవంలోకి తీసుకురండి మరియు ఇతరులను కూడా అనుభవీగా తయారు చేయండి. అర్ధమైందా! ప్రతి ఒక్కరు మిమ్మల్ని మీరు అడగండి - నేను ఏ నెంబరు మాలలో ఉన్నాను? అని. మాలలో అయితే ఉన్నారు కానీ ఏ నెంబరులో ఉన్నారో పరిశీలించుకోండి.

**నలువైపుల ఉన్న సర్వ బాప్‌దాదా యొక్క విశేష సంతుష్టమణులకు బాప్‌దాదా యొక్క విశేష ప్రియస్మృతులు, వెనువెంట సర్వ భాగ్యశాలి బ్రాహ్మణ జీవితాన్ని ప్రాప్తించుకునే కోట్లలో**

Created by Universal Document Converter

కొద్దిమంది, కొద్దిమందిలో కొద్దిమంది అయిన గారాభ ఆత్మలకు బాప్‌దాదా యొక్క శుభ సంకల్పాన్ని సంపన్నం చేసే ఆత్మలకు, సంగమయుగీ బ్రాహ్మణ జీవితం యొక్క ఆస్తిపై సంపూర్ణ అధికారాన్ని ప్రాప్తింప చేసుకునే ఆత్మలకు విధాత మరియు వరదాత బాప్‌దాదా యొక్క చాలా చాలా ప్రియస్మృతులు స్వీకరించండి.

## అలౌకిక రాజ్యసభ యొక్క సమాచారం ..... 9-10-87

సర్వ ప్రాప్తుల భండారా, ఉన్నతోన్నత తండ్రి తన యొక్క సర్వ ప్రాప్తి భవ! యొక్క వరదాని పిల్లలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు బాప్‌దాదా తన స్వరాజ్యాధికారి పిల్లల యొక్క రాజ్య సభను చూస్తున్నారు. సంగమయుగీ ఈ అతీత, శ్రేష్ట గౌరవ అలౌకిక సభ కల్పమంతటిలో అతీతమైనది మరియు అతి ప్రియమైనది. ఈ రాజ్య సభ యొక్క ఆత్మిక కాంతి, ఆత్మిక కమలాసనం, ఆత్మిక తిలకం మరియు కిరీటం, ముఖంలోని మెరుపు స్థితి యొక్క శ్రేష్ట స్మృతి యొక్క వాయుమండలంలో అలౌకిక సువాసన అతి రమణీయమైనది మరియు అతి ఆకర్షణీయమైనది. ఇటువంటి సభలోని ప్రతి ఒక్క రాజ్యాధికారి ఆత్మను చూసి హర్షిస్తున్నారు.ఇది ఎంత గొప్ప సభ! ప్రతి ఒక్క బ్రాహ్మణ బిడ్డ స్వరాజ్యాధికారి. మరయితే బ్రాహ్మణ పిల్లలు ఎంతమంది ఉన్నారు! బ్రాహ్మణుల సభనంతటినీ ప్రోగు చేయండి, ఎంత పెద్ద రాజ్య సభ అవుతుంది? ఇంత పెద్ద రాజ్య సభ ఏ యుగంలోనూ ఉండదు. సంగమయుగం యొక్క విశేషత ఇదే - ఉన్నతోన్నత బాబా యొక్క పిల్లలందరూ స్వరాజ్యాధికారిగా అవుతారు. మామూలుగా కూడా అలౌకికంలో ప్రతి తండ్రి తన పిల్లల గురించి నా ఈ బిడ్డ, రాజా బిడ్డ అని అనుకుంటారు లేదా నా యొక్క ప్రతి బిడ్డ రాజు అవ్వాలని ఆశ పెట్టుకుంటారు. కానీ పిల్లలందరూ రాజుగా కాలేరు.ఈ నానుడి పరమాత్మ తండ్రి నుండి అనుసరించినది. ఈ సమయంలో బాప్‌దాదా యొక్క పిల్లలందరూ రాజయోగులు అంటే స్వయానికి రాజులు. దీనిలో నెంబరువారీగా ఉంటారు కానీ అందరూ రాజుయోగులే, ప్రజా యోగులు ఎవరూ లేరు.బాప్‌దాదా ఈ విధమైన బేహద్ రాజ్యసభను చూస్తున్నారు. అందరూ స్వయాన్ని స్వరాజ్యాధికారిగా భావిస్తున్నారు కదా? క్రొత్తగా వచ్చిన పిల్లలు రాజ్యాధికారిగా అయిపోయారా లేక ఇప్పుడు అవ్వాలా? క్రొత్త క్రొత్త పిల్లలు కలుసుకోవటం ఇంకా నేర్చుకుంటున్నారా! అవ్యక్త తండ్రి యొక్క అవ్యక్త విషయాలు అర్థం చేసుకునే అలవాటు కూడా అయిపోతుంది. అయినా కానీ ఈ భాగ్యాన్ని ముమ్మందు ఎక్కువగా అర్థం చేసుకుంటారు మేమందరం ఎంత భాగ్యవంతులం అని!

బాప్‌దాదా అలౌకిక రాజ్య సభ యొక్క సమాచారాన్ని వినిపిస్తున్నారు - పిల్లలందరి యొక్క కిరీటం మరియు ముఖంలోని మెరుపుపై అందరి ధ్యాస వద్దనుకున్నా వెళ్తుంది. కిరీటం అనేది బ్రాహ్మణజీవితం యొక్క విశేషత అయిన పవిత్రతను సూచిస్తుంది. ముఖంలో మెరుపు అనగా ఆత్మిక స్థితిలో స్థితులయ్యే ఆత్మీయత యొక్క మెరుపు. సాధారణ రీతిలో కూడా ఏ వ్యక్తిని చూసినా కానీ అన్నింటికంటే మొదట ముఖం వైపుకే దృష్టి వెళ్తుంది. ముఖమే వృత్తి మరియు స్థితికి దర్పణం. అయితే బాప్‌దాదా చూస్తున్నారు - మెరుపు అయితే అందరిలో ఉంది కానీ ఒకరు - సదా ఆత్మీయత యొక్క స్థితిలో స్థితులై ఉంటారు అంటే స్వభావ మరియు సహజ స్థితి

Created by Universal Document Converter